జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 10 | మే | 2025 ◆ పేజీలు : 8



## కేటీఆర్ ను కలిసిన దిండిగాల



**ఇల్లందు, మే 9, ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో డీసీఎంఎస్ చైర్మన్ స్వర్గీయ రాయల శేషగిరిరావు విగ్రహావిష్కరణకు శుక్రవారం వచ్చిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హెలిపాడ్ వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు ఎస్. రంగనాథ్, యండి. జాఫర్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు జబ్బార్, మునిగంటి శివ, యండి. అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మంజిల్లా
# సస్యశ్యామలం

- పిల్లర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి
- నీటి ప్రవాహానికి ఎటువంటి ఇబ్బంది ఉండకూడదు
- ఉమ్మడిజిల్లాలో సుమారు 30 వేల ఎకరాలకు నీరు అందుతుంది
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల



**ములకలపల్లి, మే 09, ప్రజాజ్యోతి:** సీతారామ ఎత్తిపోతల పథకంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని, సుమారు 30వేల ఎకరాలకు నీరు అందుతూ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పూసుగూడెం నుంచి కమలాపురం పంప్ హౌస్ కి వెళ్లే కాలువ మార్గంలో మాదాపురం దాటిన తర్వాత 48.3 కిలోమీటర్ల వద్ద సమీప గుట్టపై నుంచి వచ్చే నీళ్లను కాలవలోకి బదులుగా బయటకు వెళ్లే లా అక్విడెక్ట్ మొత్తం నాలుగు పిల్లర్ లతో నిర్మించగా ఒక పిల్లర్ గత నెలలో కూలిపోవడంతో కూలిపోయిన స్థానంలో కొత్త పిల్లర్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల

మిగతా 2 లో...

## 74 కిలోల ఎండుగంజాయి పట్టివేత




**భద్రాచలం, మే 9, ప్రజాజ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ కమీషనర్ హరికిరణ్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్లో భద్రాచలం వద్ద రూట్వాచ్, వాహన తనిఖీలు చేస్తుండగా 74 కిలోల ఎండుగంజాయి పట్టుబడిందని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు. ముగ్గురు వ్యక్తులు రాజస్థాన్ పెషోక్కు చెందిన అల్కుమార్, ఝునఖాన్ కు చెందిన ముకేష్కుమార్ దేవా, పాల్వంచకు చెందిన లావుడ్యా దుర్గాప్రసాద్లు కారు, బైక్పై రూ.40లక్షల విలువైన 74 కిలోల ఎండుగంజాయి తీసుకువస్తుండగా భద్రాచలం వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు. ఈ తనిఖీల్లో గంజాయితో పాటు కారు, ద్విచక్రవాహనం, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో తిరుపతి, రమేష్, కరీం, బాలు, సురేష్, సుధీర్, హరీష్, విజయ్, హనుమంతులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో అన్ని పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి

- **కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 9, ప్రజా జ్యోతి :** జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని పరిశ్రమలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలో ఎస్ సి ఏ , ఏడిపి, డి ఎం ఎఫ్ టి , సి ఆర్ ఎస్, పిఎంకె ఎస్ వై, ఆర్టికల్ 275, నాబార్డ్, టీ జి ఎఫ్ డి సి ద్వారా పురోగతిలో ఉన్న పనులు, చేపట్టనున్న పనులపై జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్, బి టి పి ఎస్, నవభారత్, ఐ టి సి, టీ జి ఎఫ్ డి సి పరిశ్రమల ప్రతినిధులు , సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కేటాయించిన అన్ని రకాల నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు వారు సి ఎస్ ఆర్ కింద ఎంత నిధులు మంజూరు చేస్తారో మే 15 లోపల నివేదికలు అందించాలని కలెక్టర్ కోరారు. దీని ద్వారా జిల్లాలో ఎక్కడ అభివృద్ధి చేయాలి అనేది ప్రణాళికలు రూపొందించవచ్చని తెలిపారు. పరిశ్రమలు తమ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పరిశ్రమలు కేటాయించే సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, త్రాగునీరు , అంగన్వాడీల అభివృద్ధికి కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమలు కేటాయించే సి ఎస్ ఆర్ నిధులు 20 శాతం స్థానిక అవసరాలకు 80 శాతం ఇతర అవసరాలకు

మిగతా 2 లో...



## రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , మే 9,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారికి శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు దరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాల, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## పత్రికా స్వేచ్ఛని హరిస్తే ఊరుకోం..

- **సోదాలను ముక్తకంఠంతో ఖండన**
- **జర్నలిస్టులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన, ప్రదర్శన**







**కొత్తగూడెం, మే 9 (ప్రజా జ్యోతి );** పత్రికా స్వేచ్ఛను హరిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిలో ఎలాంటి అనుమతులు లేకుండా పోలీసులు రాజకీయ ఒత్తిళ్లతో సోదాలను నిర్వహించడాన్ని నిరసిస్తూ విలేకరులతో పాటు అన్ని జర్నలిస్ట్ యూనియన్లు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. తొలుత పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటికి పోలీసులు వెళ్లి సోదాలు చేయడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అభివర్ణించారు. ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించాలని చూస్తుందని, అన్ని వర్గాల వారు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న పత్రిక స్వేచ్ఛను ఎవరు అడ్డుకోలేరని, అడ్డుకున్న వారంతా చరిత్రలో లేకుండా పోయారని విమర్శించారు. పోలీసులతో సోదాలు చేయించి భయపెట్టాలని చూస్తే అవివేకమే అవుతుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తున్న పత్రికా స్వేచ్ఛను ఎవరు అడ్డుకోలేరన్నారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపం వరకు భారీగా ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద కూడా లకారులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాపర్లు తాండ్ర కృష్ణ గోవింద్, రాజేందర్, లక్ష్మణ్, డి వెంకటేశ్వర్లు, షఫీ, అశోక్, కురుమిళ్ళ శంకర్, సూరి, ఉదయ్, ఆదాబ్ శ్రీనివాస్, ఈశ్వర్, జర్నలిస్టు సంఘాల నాయకులు ఇమంది ఉదయ్ కుమార్, కల్లోజీ శ్రీనివాస్, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర కామేష్, గౌని నాగేశ్వరరావు, అంతోటి నాగేశ్వరరావు, కోటా శివశంకర్, వాసం రామకృష్ణ దొర, జర్నలిస్టులు జూనుమల రమేష్, వాసాల శేఖర్, కృష్ణ రావు, రాము, అంతడుపుల శేఖర్, సాయి, తారక్, వీరు, ప్రవీణ్, రేశ్వంత్, రవి, అఫ్జల్, సుధాకర్, సూరి, మురళి, బుపేష్, సతీష్, శంకర్, రవీందర్, బాలాజీ, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం





మొదటి పేజీ తరువాయి...

స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లర్ నిర్మాణ త్వరగా పనులను చేయాలని, వర్షాకాలం ప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలానే జూన్ 15వ తేదీ లోపు కెనాల్ లో నీటి ప్రవాహానికి ఎటువంటి అడ్డు లేకుండా గడ్డి, చెట్లను, చెత్తను తొలగించాలని, గోదావరి నీటి ప్రవాహం ప్రారంభమవగానే సీతారామ ఎత్తిపోతల ద్వారా సాగర్ కెనాల్ కు నీటిని విడుదల చేయాలన్నారు. సీతారామ కాలువలలో ఉన్న మరమ్మత్తులు మిగిలిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. సీతారామ కెనాల్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలు అవుతాయని, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఉన్న చిన్న, మధ్య తరహా చెరువులు, ప్రాజెక్టులు నింపేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు వద్ద ప్యాకేజీ 9 పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి , కొత్తగూడెం ఆర్డిఓ మధు, ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాసరెడ్డి ,విద్యుత్ శాఖ ఎస్సీ రమేష్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ జయలక్ష్మి , పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో అన్ని పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి

మొదటి పేజీ తరువాయి...




కేటాయిస్తామన్నారు. సి ఎస్ ఆర్ కింద పరిశ్రమలు గత సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలన్నారు. నవభారత్ వారు నిర్వహిస్తున్న వృత్తి, విద్య తరగతులపై విస్తృత ప్రచారం కల్పించాలని అదేవిధంగా నవభారత్ లో తయారయ్యే ఇటుకలు కేవలం 6 రూపాయలకే విక్రయిస్తున్నారని వాటిని ప్రభుత్వ కట్టడాలకు అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవడం ద్వారా నిర్మాణవ్యయం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. నవభారత్ పరిసర ప్రాంతాలైన జగ్గు తండా , ఎర్ర తండా అభివృద్ధికి , వారి త్రాగునీటి ఇబ్బందులను తొలగించడానికి 50 శాతం నిధులు కేటాయించాలన్నారు. సెక్షన్ 135 షెడ్యూల్ 7 ద్వారా పరిశ్రమలు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ కోరారు.టీ జి ఎఫ్ డి సి పరిధిలో అడవిలో వెదురు, సుబాబులు, ఇప్ప, కరక్కాయ, చింత, వేప, ఉసిరి విస్తృతంగా నాటడం ద్వారా గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 27 వేల ఎకరాల్లో టిటిసి సంస్థ కోసం జామ్ ఆయిల్ సాగు రైతులు చేపడుతున్నారని, కానీ ఆ జామాయిల్ ఆకుల ద్వారా ఆయిల్ తయారీ చేయడానికి రైతులకు అవగాహన కల్పించేలా ఐటీసీ సంస్థ వారు చర్యలు చేపట్టాలని అన్నారు. దానికిగాను ఐటిసి సంస్థ ప్రతినిధి పైలెట్ ప్రాజెక్టుగా ఆకులు సేకరించి ఆయిల్ ఎంత పరిమాణంలో వస్తుందో పరిశీలించి అమలు చేస్తామని కలెక్టర్ కు తెలిపారు. ఆర్టికల్ 275ద్వారా జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్ థియేటర్లు, మార్చురీలు తదితర నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ సి ఎ, ఏడిపి, నాబార్డ్, పి ఎం కె ఎస్ వై , నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిశ్రమల ప్రతినిధులకు జిల్లాలో ఆరు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 84 లక్షలు వ్యయంతో నిరుద్యోగ యువతకి ప్రభుత్వ ఐటిఐ ద్వారా వెల్డింగ్ పై శిక్షణ ఇచ్చి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఆస్పిరేషనల్ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఫ్యాన్లు, లైట్లు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. వైద్య శాఖ పరిధిలో కేవలం ఒక్క రోజులోనే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరం ఉన్నచోట ఫ్యాన్లు బిగించామన్నారు. డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా జిల్లాలోని అన్ని అంగన్వాడి లలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో వారికి కావలసిన సౌకర్యాల కల్పనకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ చాలా చోట్ల మరుగుదొడ్లు లేవని, అదేవిధంగా అవసరమైనన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కాబట్టి అన్ని పరిశ్రమల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నలిని, సింగరేణి, నవభారత్, కేటీపీఎస్, బి టి పి ఎస్, ఐ టి సి పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో ఆహారం అందించాలి





**ఇల్లందు, మే 9, ప్రజాజ్యోతి :** వైద్యశాలలోని రోగులకు నాణ్యతతో ఆహారం అందించాలని టాస్క్ ఫోర్స్ అదనపు డైరెక్టర్ శశీ శ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఈ. తిరుపతి లు కోరారు. శుక్రవారం టాస్క్ ఫోర్స్ బృందం ఇల్లందు ఏరియా వైద్యశాలను సందర్శించారు. రోగులకు అందించే ఆహార సేవలను బృందం తనిఖీ చేయడం జరిగింది. డెలివరీకి సంబంధించి వార్డులలోని రోగుల నుండి నేరుగా అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని వార్డులు, ఆసుపత్రి పరిసరాలను సమగ్రంగా తనిఖీ చేశారు. మరింత మెరుగుదల కోసం డైట్ సూపర్వైజర్, కుక్‌కు పలు సూచనలు చేసి, డైట్ సూపర్వైజర్ పనితీరును ప్రశంసించారు. ఆహార సేవలను క్రమం తప్పకుండా పర్యవేక్షించేలా ఆర్ యంఓ డా.రామ్ నివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ లకు సూచించారు. అన్ని వార్డులలో డైట్ పుస్తకాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం అదేవిధంగా వైద్యశాలలో అందుతున్న సేవలు, వసతుల గురించి సూపరిండెంట్ డా. హర్షవర్ధన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము

**పాల్వంచ(రూరల్), మే 09,ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం,కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి) నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశముల మేరకు ఆపరేషన్ సింధూర్లో భారత సైనికులు విజయవంతం కావాలని కాంక్షిస్తూ శుక్రవారంను పురస్కరించుకొని అమ్మవారికి వంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడింది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్ కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబాపెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్ చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధిని అరికట్టండి

- **ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ**




**భద్రాచలం టౌన్, మే 9, ప్రజాజ్యోతి :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో నేడు తలసేమియా వ్యాధి రక్త హీనతతో బాధపడుతున్న పలువురు రోగులకు ఉచితంగా పండ్లు, నూతన దుస్తులు అందించినారు. ఈ సందర్భంగా డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి తీవ్రమైన రక్తహీనత పుట్టుకతో జీన్స్ ద్వారా తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమిస్తుందని, సంవత్సరానికి మన దేశంలో 15వేల మంది తలసేమియా రక్తహీనత వ్యాధితో పుట్టుతున్నారని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపతున్న వారికి ప్రతి 21 రోజులకు రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉందని, ప్రజలందరూ రక్తదానంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ఈ వ్యాధిని నివారించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, వాచ్పిఎల్సి రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధి నిర్ధారించవచ్చని, ఈ వ్యాదిని నిర్ధారించుటకు కావలిసిన పరికరాలను ఐటిసి బిపిఎల్ పిఎస్ పిడి వారు అందించినారని, వారి సహకారంతో ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగపరచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కో–ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్ .కాంతా రావు, డా. ఎ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, వి. కామేశ్వరరావు, జి.రాజా రెడ్డి, వై. సూర్య నారాయణ, పల్లంటి దేశప్ప, ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యోగా అందరికి ఉపయోగం

- **టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీఎస్పీ రెహమాన్**



**కొత్తగూడెం, మే 9, ప్రజాజ్యోతి:** మానసిక ఒత్తిడి అదిగమించేందుకు యోగా ఒక్కటే అత్యుత్తమ మార్గమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం డీఎస్పీ తో కలిసి నాగ సీతారాములు సందర్శించారు. వారు మాట్లాడుతు పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సా ధించడం యోగాకే సాధ్యమన్నారు. చిన్నప్పటి నుండే యోగ పట్ల మక్కువ పెంచుకోవడం ద్వారా చేకూరే ప్రయోజనాలను చెప్పి పిల్లల్లో స్ఫూర్తి నింపా రు. శిక్షణ పొందిన వారికి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందించి అభినందించారు.

## 12న ఉచిత నేత్ర శిబిరం

**భద్రాచలం టౌన్ మే 9(ప్రజాజ్యోతి) :** భద్రాచలంలోని ఆల్పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులతో ఉచిత నేత వైద్యశిబిరాన్ని 12న నిర్వహించడం జరుగుతుందని ఆల్పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు పెన్షనర్లతో ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యాలయానికి వచ్చే సమయంలో హెల్త్కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని, చికిత్స సమయంలో వారికి ఉచిత భోజనవసతి, మందులు అందించడంతో పాటు ఆపరేషన్ తర్వాత క్షేమంగా ఇంటికి చేర్చుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఎల్వీ ప్రసాద్, డి.కృష్ణమూ ర్తి, రాజబాబు, చంద్ర సుబ్బయ్యచౌదరి, కిషన్ రావు, నర్సింహారావు, సత్యనారాయణ, వీరభద్రయ్య, అక్కయ్య, సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలి

- **నిజమైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వాలి**
- **పంచాయతీ కార్యాలయంలో నిరసన**



**టేకులపల్లి, మే09, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పేదలకు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. కానీ అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందలేదని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చంద్రు తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నా చంద్రు తండా, రాజు తండా, సూర్య తండా, గొప్యా తండాలలో ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో అధికారులు వచ్చి మీకు ఇల్లు వచ్చాయి ఇల్లు నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకోమని తెలిపారు. రాజు తండా గ్రామానికి చెందిన జరుపుల రమేష్ అనే నిరుపేదకు రేకుల షెడ్డులో జీవనం కొనసాగిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం గాలి దుమారానికి రేకుల షెడ్డు గాలికి లేచిపోవడంతో స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు వచ్చి బాధితుడికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయింది అని తెలిపి ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచిం చారు అని వారు తెలిపారు. చంద్రు తండా, రాజు తండా, గోప్యా తండ గ్రామాల్లో కూడా పూరి గుడిసెలు ఉన్న నిరుపేదలకు ఇంటి నిర్మాణానికై ఏపాట్లు చేసుకోవా లని వారు తెలిపారు అని గ్రామస్తులు తెలిపారు. కానీ తీరా ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు వచ్చి నీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని రెండవ లిస్టులో ఇస్తారని చావు కబురు చల్లగా చెప్పారని తెలిపారు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పెద్ద పెద్ద బిల్డింగులు ఉన్నవారికి మరో ఇల్లు కట్టుకొనుటకు ప్రభుత్వం మంజూరు చేయడాన్ని ఖండిస్తూ చంద్రుతండా పంచాయతీ కార్యాలయం ముందు నిరుపేద బాధితులు నిరసన తెలియజేశారు. అధికార పార్టీ స్థానిక నాయకులు ఇందిరమ్మ ఇంటికి డబ్బులు తీసుకొని మంజూరు చేయిస్తున్నారని బాధిత గ్రామస్తులు ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకొని బాధితులకు, నిరుపేదలకు న్యాయం చేయాలని వారు కోరారు. అధికారులు ప్రజాప్రతినిధులు కమిటీ సభ్యులు స్పందించాలని తెలిపారు.

## సిఎంఓ ను కలిసిన ఐఎన్టియుసి నేతలు

**ఇల్లందు, మే 9, ప్రజాజ్యోతి :** ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ అనుమతితో శుక్రవారం నూతనంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కిరణ్ రాజ్ కుమార్ ను ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహబూబ్, మైన్స్ కమిటీ సభ్యుడు పాలెపు సత్యనారాయణ, కొత్తగూడెం కార్పొరేట్ హాస్పిటల్ ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ మూల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పొడి, తడి చెత్త సంచుల పంపిణి



**ఇల్లందు, మే 9, ప్రజాజ్యోతి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ప్రతి ఇంటికి పొడి, తడి చెత్త కోసం సంచులను మున్సిపల్ కమిషనర్ చింత. శ్రీకాంత్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పొడిచేత్తను సంచిలో వేసి వారంలో బుధవారం, శనివారం వార్డుకు వచ్చే మునిసిపల్ వాహనంలో వేయాలని సూచించారు. అదేవిధంగా తడి చెత్తను ప్రతి రోజు మునిసిపల్ వాహనంలో వేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తగా విభజించేందుకు అవగాహన కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, సానిటరీ ఇన్స్పెక్టర్ లాలీయా, జవాన్లు, మహిళా సంఘాలు, వార్డు కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జయహో భారత్..

- **ఆపరేషన్ సింధూర్ ను స్వాగతించిన జర్నలిస్ట్ జేఏసీ**
- **సంఘీభావ ర్యాలీ చేపట్టిన జెఏసి**




**కొత్తగూడెం, మే 9, ప్రజాజ్యోతి:** పాక్ ఉగ్రవాదంపై భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో మెరుపు దాడి చేసి ఉగ్రవాదాన్ని మట్టు పెట్టడాన్ని యావత్తు జర్నలిస్టు లోకం హర్షిస్తుందని జర్నలిస్టు జేఏసీ నాయకులు ఇమంది ఉదయ్ కుమార్, కల్లోజి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జర్నలిస్టు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వరకు సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ పాక్ ఉగ్రవాదంపై భారత సైన్యం చాకచక్యంగా ప్రతీకార చర్య చేపట్టి ఉగ్రవాదాన్ని మట్టు పెట్టడం ప్రతి దేశ పౌరులుగా గర్వించాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పాత్రికేయులు పాల్గొన్నారు.

## 29 కిలోల ఎండుగంజాయి పట్టివేత

**భద్రాచలం, మే 9, ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ పర్యవేక్షణలో భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం, ఎస్సై అల్లూరి సీతారామరాజు తో కలిసి భద్రాచలం ఆర్టీవో చెకోపోస్టు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా షిఫ్ట్ కారు అతివేగంగా రావడంతో తనిఖీ చేయగా అందులో 29.500 కిలోల ఎండుగంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా ఒరిస్సాలోని మల్కాజ్గిరి పక్కన వనగడలి వద్ద గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్, భద్రాచలం మీదుగా తరలిస్తున్నట్లు తెలిపారన్నారు. కడపకు చెందిన సాయికృష్ణ, పవన్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ కు చెందిన శ్రీహరిగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని కారు, గంజా యిని స్వాధీనం చేసుకుని మూడు ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో సిబ్బంది అలీం, బాబు, వీరబాబు, లలిత, రాకేష్, కిరణకుమార్, మనోహర్, జమాల్షరీఫ్, నాగేశ్వరరావు, డ్రైవర్ శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

